యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★
RNI APTEL / 2006 / 17980
POSTAL REGD.NO. VSP - 142 / 2015-2017

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
ఎడిటర్ : వై.కనకరాజు
PUBLISHED FROM
VISAKHAPATNAM
Website
christavanaadu.weebly.com
CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY | REGD. NEWS PAPER
₹ : 5
సంపుటి : 12 సంచిక : 5 2017 అక్టోబర్ 16-31 పేజీలు : 8
christavanaadu@gmail.com christavanaadu@gmail.com christavanaadu1@yahoo.co.in facebook: christavanaadu
Br Y Kanaka Raju : 7981542666 / 9346960601 Br Y L Ravi Raju : 9985656511 Br Y Dhana Raju : 9866113513

దేవుని వాక్యమే సత్యము.. సకలాశీర్వాదాలకు కారణం. ఆ వాక్యమే 'క్రైస్తవనాడు' కు ఆయుధం. అందుకు దేవునికి స్తోత్రము. సత్యవాక్య పోరాటంలో... 12వ. సంవత్సరం.



తెలంగాణాలో సేవచేస్తున్న పాస్టర్ ఎ.ప్రేమ్ కుమార్ శివలక్ష్మి ల పెద్ద కుమారుడు మరియు 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు మంగమ్మ దంపతుల మనుమడు అయిన మాస్టర్ స్వర్ణరాజ్ పాల్ కు

**పుట్టినరోజు శుభాకాంక్షలు**

- ఆంధ్ర,తెలంగాణ ప్రాంత సేవకులు & కుటుంబీకులు.




మహోన్నతుడైన దేవుడు తమకు 'విమోచకుడనియు' వారు జ్ఞాపకము చేసికొనిరి.★

పైన చదివిన లేఖనం దేవుడే విమోచకుడని చెప్తుంది. దేవుడే విమోచకుడని 'వారు' అని కొందర్నే గుర్తిస్తూ వారు జ్ఞాపకము చేసికొనిరి అని అంటుంది నిజమే కదా! 2



కోటీశ్వరులు కావడం అందరికీ సాధ్యం కాదు, కాని నిజాయితీపరులు కావడం ప్రతి ఒక్కరికీ సాధ్యమే.

- చాగంటి కోటేశ్వరరావు



శరీర రోగానికి - వైద్యుడు, హృదయ రోగానికి - దేవుని మాటలు అవసరం.

- రెవ.డా.నిరీక్షణ కె. కంచర్ల, హైద్రాబాద్



ప్రేమించిన మనిషిని వదులుకోవడం అంటే.. ప్రేమను వదులుకోవడం కాదు..

శర్వానంద్
'శతమానంభవతి' చిత్రంలో

## ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్ (విశాఖ) ఆధ్వర్యంలో
# ఉజ్జీవ సభలు & కృతజ్ఞతార్పణల పండుగ





ఉజ్జీవ సభలో సంఘస్తులతో విశేషాలను పంచుకుంటున్న రెవ.డా.బిషప్ కె.సుందర్ సింగ్, అశోకా సింగ్ దంపతులు



కానుకల పండగ విశేషాలను గూర్చి వివరిస్తూ.. ప్రార్థించిన సంఘ కాపరి రెవ.డా.కె.డేవిడ్ విక్టర్ గారు







ఉజ్జీవ సభల్లో ప్రసంగిస్తున్న మిరకిల్ సెంటర్ (విశాఖ) వ్యవస్థాపకులు బ్రదర్ శామ్యూల్ కర్మోజి గారు

### కానుకల పండుగ చిత్రాలు..



చర్చ్ ఎగ్జిక్యూటివ్ & మెంబర్స్





స్టాల్స్ నిర్వహిస్తున్న సభ్యులతో ఉల్లాసంగా సంఘ చైర్మన్



సంఘస్తులకు బిర్యానీ ప్యాకెట్లు ఇస్తున్న చర్చ్ ఎగ్జిక్యూటివ్స్






ఆంధ్ర బాప్టిస్ట్ చర్చ్
రుద్రవారి వీధి, విశాఖపట్నం.
చైర్మన్ రెవ. డా. బిషప్ కె. సుందర్ సింగ్ గార్కి
జన్మదిన శుభాకాంక్షలు
(అక్టోబర్ 17)




- చర్చ్ ఎగ్జిక్యూటివ్ & మెంబర్స్



"యెహోవా, సంవత్సరములు జరుగుచుండగా నీ కార్యము నూతనపరచుము" - హబక్కూకు 3:2

'క్రైస్తవనాడు' పేపరు 11 సంవత్సరములు పూర్తిచేసుకొని 12వ, సంవత్సరములో ప్రవేశించిన ఈ శుభసందర్భంగా, దేవుని మహిమకరంగా నూతన శీర్షికలతో ముందుకు కొనసాగాలని ప్రార్థిస్తున్నాను.

– **రెం.ఎం.జాన్ మిల్టన్,** గాజువాక, విశాఖపట్నం.



సత్యాన్ని ఉన్నదున్నట్లు చెప్పే 'క్రైస్తవనాడు' పేపరు 12వ, సం॥లో ప్రవేశించిన సంధర్భాన మా హృదయపూర్వక

**అభినందనలు**

– బ్రదర్ ఎస్.ఆర్.కవిత క్రీస్తుసంఘం పెదగంట్యాడ విశాఖపట్నం.

విజయవాడలో ప్రదీప్ కుమార్ , విశాఖలో ఎయిర్‌పోర్ట్ బాప్టిస్ట్ చర్చ్, విజయనగరంలో కంటోన్మెంట్ బాప్టిస్ట్ చర్చ్ వివాదాలు క్రైస్తవ లోకానికి ఏం చెబుతున్నాయ్?!

బ్రదర్ వైకెయార్ వాక్యానుసార వివరణ నవంబర్ నెలలో


12వ సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు'కు అభినందనలు

– రెవ.టి.ఐజక్ & ఫ్యామిలీ, ప్రెసిడెంట్ : క్యూయంబి చర్చ్, విశాఖపట్నం.



# దేవుని గుండెచప్పుడు

ఊహలకందని ఈ మహా విశ్వంలో మనం కళ్ళతో చూస్తున్నది అణుమాత్రం కాగా, అగోచరమైనది అనంతం. అలాగే శతకోటి మహాసాగరాల జలాలను మించి ఉన్న దేవుని కృపలో ఒక నీటిబొట్టును మాత్రమే మనం వాడుకొంటున్నాం. ఆ మాత్రానికే మిడిసిపడుతున్నాం. అతి సామాన్యుడు, అనామకుడు అయిన సౌలు అనే వ్యక్తిని కృపామయుడైన దేవుడు పాతనిబంధన కాలంలో ఇశ్రాయేలీయులకు తొలి



రెవ.టి.ఎ.ప్రభుకిరణ్
హైద్రాబాద్

రాజుగా నియమించాడు. అయితే తన నియామకం దేవుని కృపవల్ల జరిగిందన్న వాస్తవాన్ని విస్మరించి మిడిసిపడిన సౌలును దేవుడు వారం రోజులకే తిరస్కరించాడు. తల నుంచి వేరయ్యాక కూడా విలవిల్లాడే మొండెంలాగా సౌలు దేవునికి దూరమై కూడా ఆ తరువాత నలభై ఏళ్లపాటు పరిపాలించాడు (1 సమూ 13:13; అపొ 13:21,22), కాని ఈ నలభై ఏళ్ళలో దేవుని మాటలేకాదు, ఆయన గుండె చప్పుడు కూడా వినగలిగిన దావీదును సౌలుకు వారసుడుగా ఇశ్రాయేలు రాజుగా ఎంపిక చేసి దేవుడు శిక్షణనిచ్చాడు.

ఈ నలభై ఏళ్లూ, సింహాసనమున్నా శాంతిలేని బ్రతుకు సౌలుది కాగా ప్రాణ భయంతో కొండకోనల్లో తలదాచుకున్నా దేవుని కృపా వలయంలో దైవికానందాన్ని అనుభవించిన జీవితం దావీదుది. లోకమంతా మన ఒడిలో ఉన్నా దేవుని కృపకు దూరమైతే అది నిజంగానే దుర్భరమైన జీవితం.

అనంతమైన దేవుని కృప మనకు అందుబాటులో ఉండగా దాన్ని వాడుకోకుండా అశాశ్వతమైన వాటికోసం పాకులాడడం భ్రష్టత్వపు లక్షణం. ఒక పూట కూటికోసం జ్యేష్ఠత్వాన్ని అమ్ముకున్న ఏశావుది కూడా అదే ఉదంతం. చరిత్ర నిండా, బైబిలునిండా ఇలాంటి ఉదంతాలెన్నో ఉన్నాయి.

లోకంలో ఘనకార్యాలు చేయడానికి తెలివితేటలు, శక్తియుక్తులు ఉండాలి. లోకంతో చప్పట్లు కొట్టించుకోవడానికి ఇవి చాలు. అయితే మనం సాధించిన విజయాలేవీ మనకు శాంతినివ్వలేవు. ఎందుకంటే శాంతి నివ్వగలిగింది దేవుడు, ఆయన కృప మాత్రమే. అందుకే యేసు ప్రభువు నా శాంతినే మీకనుగ్రహిస్తున్నానని సెలవిచ్చాడు. ఎన్నేళ్ళు బ్రతికామన్నది కాదు ఎంత శాంతితో బ్రతికామన్నది అత్యంత ప్రాముఖ్యమైన అంశం.

సౌలుది నిజంగానే శాంతిలేని జీవితం. ఎందుకంటే అతనిది దైవనియామకమే అయినా దేవుడెక్కడాలేని జీవితం. దేవుణ్ణి, సంఘాన్ని, భార్యను, బిడ్డల్ని వంచిస్తూ, కుట్రలు, కుతంత్రాలు పన్నుతూ సౌలులాగా అందరితో ఛీ కొట్టించుకుంటూ బతకడం కన్నా, దేవునికి సమీపంగా, ఆయన కృపలో భాగంగా నలుగురితో శభాష్ అనిపించుకుని దేవునికి మహిమ తెచ్చిపెట్టిన దావీదులాగా పదిరోజులు బ్రతికినా అది మేలు.

(మొదటిపేజీ తరువాయి) మరినేడు లోకాన ఎందరు దేవునిని తమ విమోచకునిగా గుర్తిస్తున్నారు? ఆలోచించాలి! అసలు దేవుడు మనల్నెందుకు విమోచించాలి? అంతటి బంధకాలు మనకేమి ఉన్నాయి? అని ఆలోచిస్తే... మన బ్రతుకులలో భౌతికంగా ఎన్నో బంధకాలు కనబడ్తాయి. వాటిని మనకున్న తెలివితోను, ధనంతోను, ఎదుటివారి సహాయంతోను పరిపరి విధాలుగా విడిపించుకొనుటకు ప్రయత్నిస్తాము. కొన్నిటి నుండి విడిపించ బడుతుంటాము. మరికొన్నిటినుండి విడిపించుకొనుటకు శాయశక్తులా ప్రయత్నిస్తుంటాము. ఇవన్నీ భౌతిక సంబంధాలకు చెందినవి మాత్రమే. ఆధ్యాత్మికులైన వారు అనగా దేవుని నమ్మేవారు విడిపించుకొనుటకు ప్రయత్నించేది తమ తమ పాపక్రియల ద్వారా సంక్రమించిన పాపాల నుండి మాత్రమేనని సులువుగా చెప్పవచ్చు. ఆధ్యాత్మికులెవరైనా తమ పాపబంధకాలనుండి విమోచింపబడుటకు ఈ లోకంలో అనేక రకాలుగా ప్రయత్నించుట జగమెరిగిందే. అటువంటి వాటిలో 'బలులు' అర్పించుట ఒకభాగం. బలులు అర్పించుట వలన ఏం జరుగుతుందని ప్రశ్నిస్తే... రక్తం చిందింపబడుతుందని తద్వారా మన పాపాలు క్షమింపబడతాయని చెప్తుంటారు. అదే నిజమైతే ఏదైనా ఒక జంతువును నేడు బలిచ్చామనుకుందాం! అంటే నేటివరకు మనం చేసిన పాపాలు క్షమించబడి తుడిపివేయబడ్డాయనుకుందాం. మరలా మనం బలిచ్చేదెప్పుడు? కొన్ని రోజుల తర్వాత అనుకుందాం! అంటే నేటి నుండి కొన్ని రోజుల వరకు మనం చేసిన పాపాలు నిలిచే ఉంటాయి కదా. అటువంటప్పుడు నేటినుండి మరలా మనం బలి ఇచ్చేరోజు మధ్యలో మనం మరణం ఉంటే? ఆలోచించాలి! పాపాలతో మనం పోయేది నరకానికే కదా. నేడు లోకంలో ఎవరెన్ని బలులిచ్చినా యజ్ఞయాగాదులు నిర్వహించినా పుణ్యకార్యాలు చేసినా అవన్నియు మనల్ని పాపభీతి నుంచి విమోచించి పరలోకానికి చేర్చుటకే అని




నమ్ముతున్నాం. కాబట్టి మనల్ని మన పాపాల నుండి విమోచించి నరకాగ్ని శిక్షనుంచి తప్పించు రక్షణ మార్గం ఎరుగుట అవశ్యమేగదా. నిరంతరం మనల్ని రక్షించే బలి ఏదైన ఉందాయని వెతికితే... చరిత్రలో అందుకు సాక్ష్యంగా ప్రభువైన యేసుక్రీస్తు బలియైన వైనం కనబడుతుంది. పరలోకపు దేవుడు దానికి నిదర్శనంగా పరిశుద్ధ గ్రంథంలో వ్రాయించిన లేఖనాన్ని, దాని భావాన్ని చూద్దామా...

మనందరికి తండ్రియు మహోన్నతుడైన దేవుడు చేసినకార్యం కనబడుతుంది. పరిశుద్ధుడైన యేసుక్రీస్తు రక్తం చిందించి ఆయన యందలి విశ్వాసముంచువారికి ఆ రక్తంచే అనుక్షణం పాప క్షమాపణను తండ్రియైన దేవుడు అనుగ్రహించి యున్నాడని పరిశుద్ధ గ్రంథం సాక్ష్యమిస్తుంది. అందువల్లే క్రైస్తవులందరు తమ బ్రతుకులను భూమిపై చాలించి 'నిద్రించిన' తర్వాత అనగా లోక దృష్టిలో మరణానంతరము పరలోకంలో ఉంటామని నమ్ముతారు. ఇది పరిశుద్ధ గ్రంథం బోధించిన ఆధ్యాత్మిక సత్యం. దానికి సాక్ష్యమే ఈ వచనం...

**పితృపారంపర్యమైన మీ వ్యర్థప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండిబంగారములవంటి క్షయవస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని 'అమూల్యమైన రక్తముచేత' అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొర్రెపిల్లవంటి 'క్రీస్తురక్తము చేత' విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా? ★**

క్రైస్తవులందరు ప్రభువైన యేసుక్రీస్తు చిందించిన రక్తం వల్ల తమ పాపాలు ప్రతినిత్యం కడుగబడతాయని సంపూర్ణ విశ్వాసం కలిగుంటారు.

ఆ రక్తం అమూల్యమైనదని పరిశుద్ధ గ్రంథం చెప్తుంది. అనగా మూల్యం (విలువ) కట్టలేనిదని అర్థం. నిజమేకదా మన పాపాల్ని కడిగి పరలోకాన దేవుని సన్నిధికి చేర్చే పరిశుద్ధ రక్తానికి విలువ కట్టుట ఎవరికి సాధ్యం! యేసు చిందించిన రక్తం ఎవరికోసం? సర్వలోకుల పాప ప్రాయశ్చిత్తార్థం కోసం అంటుంది పరిశుద్ధ గ్రంథం. 'సర్వలోకులు దేవుని పిల్లలే'. తన పిల్లలందరు భూమిపై తమ యాత్ర ముగిసిన తర్వాత తన చెంతకే చేరాలన్నది దేవుని అభీష్టం. నరకానికి ఎవరూ పోరాదన్నదే ఆయన చిత్తం. ప్రభువైన యేసుక్రీస్తు రక్తం లోకంలో గల అందరికి వర్తిస్తుంది. అందుకు ఓ రుజువే ఈ క్రింది వాక్యం.


**ఆయనే (యేసుక్రీస్తే) మన పాపములకు శాంతికరమైయున్నాడు; మన పాపములకు మాత్రమే కాదు 'సర్వలోకమునకును' శాంతికరమైయున్నాడు.★**

యేసు ఏ ఒక్కరికోసమో తన పరిశుద్ధ రక్తం చిందింపలేదు. అందరికోసం చిందించారని ఎరగాలి. అలా ఎందరు ఎరుగుదురో వారందరి పాపాలను కడిగివేయుటకు యేసు రక్తం ఉపకరిస్తుంది. యేసురక్తమును గూర్చి పరిశుద్ధ గ్రంథం చెప్పిన ఇంకొక వచనం చూద్దాం.

**దేవుడు వెలుగైయున్నాడు... ఆయన వెలుగు లోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన 'యేసు రక్తము' ప్రతిపాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. ★**

క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికలుగా తొలినాళ్లనుంచి తండ్రియైన దేవుని, ప్రభువైన యేసుని అనేక పేర్లతో మహిమ పరుస్తున్నప్పుడు ఇతరుల గ్రంథాల, విశ్వాసాల జోలికి వెళ్లడంలేదు. తద్వారా అనవసర వివాదాలకు దూరంగా ఉంటున్నాం. ఇది సువార్త ప్రకటనలో 'క్రైస్తవనాడు' తొలినాళ్లనుంచీ చూపుతున్న మాదిరి. ఆ విధంగా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. మరిన్ని రాసేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తు చేసుకోగలరని కోరుతున్నాం -ఎడిటర్.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





బ్రదర్ వై కనకరాజు (హోలీ బైబ్లిసిస్ట్)

# అభివృద్ధి

'అభివృద్ధి' అందరూ కోరేదే! కానీ అందర్లోనూ కన్పడదు. మన చుట్టూ కన్పడే ప్రతీ జీవి దినదినానికి ఎదుగుట మనలో ప్రతీ ఒక్కరూ చూడగలుగుతున్నారు. అది చెట్టైనా లేక కుక్కైనా! వాటిని గురించి మాట్లాడుతు అవెలా ఎదిగి అభివృద్ధిని కనబరుస్తున్నాయో కూడా చర్చించగలుగుతున్నారు. ఇక పాలకులైతే తమను గెలిపిస్తే చాలు, మీ జీవితాల అభివృద్ధికి అవసరమయ్యే అన్ని చర్యలూ తీసుకుంటామన్న వాగ్దానాలు చేసేస్తుంటారు. ప్రజలూ అభివృద్ధినే కోరుతారు. ఆ తర్వాత షరామామూలే! మళ్లీ, మళ్లీ వస్తూనే ఉంటాయి ఎన్నికలు. ప్రజల్లో అభివృద్ధి మాత్రం అంతంత మాత్రమే. బీదలు బీదల్లానే ఉంటున్నారు. మధ్యతరగతి వాళ్లు మధ్యతరగతి వాళ్లానే మిగిలిపోతున్నారు. 'అభివృద్ధి' తేటతెల్లంగా కన్పడేది మాత్రం అత్యధిక శాతం రాజకీయ నాయకుల్లోను, బడా వ్యాపారవేత్తల్లోనేననుట అబద్ధం కాదు. 'అభివృద్ధి' మంత్రం జపిస్తే అభివృద్ధి జరగదు. 'అభివృద్ధి' కన్పడాలంటే చిత్తశుద్ధి కలిగి కార్యాచరణ చేపట్టాలి. అందు అందరూ భాగస్వాములవాలి. ఏ ఒక్కరో ఏదో చేసి తమను అభివృద్ధి పరుస్తారనుకొనుట కంటే, ఎవరికి వారు తమకు తామే అందుకు అంకురార్పణ చేసుకోవాలి. నేడు నాటిన విత్తనం మొక్కగా.. మ్రానుగా అభివృద్ధి చెంది, ఫలించి, తరతరాలు పోషించే స్థితి కన్పరుస్తుంది. అలాగే మనమీనాడు ప్రణాళికాబద్ధంగా చేస్తున్న ప్రతీ పని మనల్నేకాదు గాని మన తరాలను కూడా సుసంపన్నం చేయగలదు. లోకానికి ఓ సాక్ష్యంగా చూపగలదు. ఇందు రాజూ పేద తారతమ్యం లేదు. గొప్పా, బీద తేడాలసలే లేవు. 'అభివృద్ధి' ముందు మనలోనే మొదలవాలి. అది అందరికీ చెప్పుకొనేదిగా కాకుండా, తేటగా కన్పడేదిగా ఉండాలి. ఇది పరిశుద్ధ గ్రంథం చెప్పిందే.

**నీ 'అభివృద్ధి' అందరికి తేటగా కనబడు నిమిత్తము.... ★**

పరిశుద్ధ గ్రంథంలో దేవుని మాటగా కన్పడి, ఆయన ఉద్దేశాన్ని బయల్పరచే ఈ సత్యవాక్యము లోకానికి మార్గదర్శి. దాన్ని ఆచరణలో చూపేవారు.. తాము వెలుగుతూ లోకానికి వెలుగై మరనేకుల్ని వెలిగించగలరు.

**(ఇది మునుపటిదే. పాఠకుల కోరికపై మరోసారి ఇవ్వడమైనది!)**

"ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము..... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక** **అనేకమంది చందాదారులు, ప్రకటన కర్తల సూచనపై 'క్రైస్తవనాడు' స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెంబరు ఇస్తున్నాం. ఇది 'క్రైస్తవనాడు' సబ్ - ఎడిటర్ మరియు డిజైనర్ బ్రదర్ వై.ధనరాజు కు సంబంధించినది. చందాదారులు, ప్రకటనకర్తలు తమ సౌకర్యాన్ని బట్టి ఈ క్రింది అకౌంట్‌లలో సొమ్ము జమచేయొచ్చని తెలియజేస్తున్నాం. - ఎడిటర్**

| | |
|---|---|
| **CHRISTAVANAADU** | **Y.DHANA RAJU** |
| **Andhra Bank** | **State Bank of India** |
| ***Current A/C* : 13 96 111 00 00 00 52** | **S/B A/c No.: 34513409917** |
| IFS Code : ANDB0001396 | IFS Code : SBIN0010602 |
| Adarsha Nagar Branch, Visakhapatnam | Vishalakshi Nagar, Visakhapatnam |

సం॥ చందా ₹ 200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!**
చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9346960601 / 9866113513 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు, అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగవోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరలా రప్పించును. ★

'క్రైస్తవనాడు'లో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే, పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న పరిశుద్ధ గ్రంథ వాక్యాన్ని బట్టి 'క్రైస్తవనాడు' స్వరచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

'క్రైస్తవనాడు' విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

'క్రైస్తవనాడు' - ఆధ్యాత్మిక, రాజకీయ, సామాజికంగా సంచలనాత్మక వివరణలు, వార్తలు, విశ్లేషణలతో లక్షలాది క్రైస్తవులకు మరియు ఇతరులకు పరిచయమైన పేరు!




రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము. ★
వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును. ★
ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నది గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు. ★

'యథార్థ' రాతల్లో దమ్మున్న పేపరని పాఠకులిస్తున్న సాక్ష్యాన్ని బట్టి 'దేవునికి స్తోత్రం'.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

హోలీ బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

బ్రదర్ వై.లీలా రవిరాజు



## నీవు భూమిని స్థాపించితివి అది స్థిరముగానున్నది సమస్తము నీకు (దేవునికి సేవచేయుచున్నవి

**భూ**మ్మీద మన జీవితాలలో ఎన్నో విపత్తులను చూస్తుంటాం, వింటుంటాం. విన్నవి మనలను ఎక్కువగా భాదించకపోయినా కన్నులారా చూచినవి మాత్రం ఒకింతైనా బాధపరచుట సహజం. ఎందుకంటే మనం ఉన్న ప్రాంతాల్లోనే ఇటువంటివి జరుగుటవలన మనకు బాధనిపిస్తుంది. కొంతమందైతే విన్నవాటి గురించి కూడా చింతిస్తుంటారు. ఆ విపత్తులలో చిక్కుకున్న కుటుంబాలయితే వారి బాధ అంతాయింతాకాదు. వారి ఆర్తనాధాలు ఎంతో మంది గుండెలను కలిచివేస్తుంది. భూమ్మీద కలుగు విపత్తులకు దేవుడు ఒక సమయం సందర్భం పెట్టాడు. భూమ్మీద జరిగే చాలా విపత్తులు తెల్లవారు జామునో లేక అర్ధరాత్రి దాటిన తరువాతో జరుగుచుండుట మనమెన్నో సార్లు చూస్తుంటాం. ఉదాహరణకు 2004 డిసెంబర్ 26 తెల్లవారుజామున సుమారు 4-5 గంటల ప్రాంతంలో సునామీ వచ్చింది. సముద్రంలో జరిగిన అలజడి వల్ల సముద్ర తీరాలలో ఉన్న అనేక ప్రాంతాలు కొట్టుకుపోయాయి. ఆ విపత్తులో దేశం నష్టపోయిన జనం మూడున్నర లక్షల మంది. ప్రజలతో పాటు కోట్లాది రూపాయల ఆస్తినష్టం సంభవించిందని మనకు తెలుసు. తెల్లవారు జామునో లేక అర్ధరాత్రి దాటిన తరువాతో రావటానికి గల కారణం ఏమిటని ఒకసారి ఆలోచిస్తే....

దేవుడు ఏది చేసిన దానికి సమయం సందర్భాలు ఉంటాయి. వృధాగా దేవుడు ఏ పనిని చేయరు. ఎందుకంటే వృధాపరచడానికి దేవుడు మానవుడు కాదని గ్రహించాలి. ఆలోచన లేకుండా చేసేది మానవుడు. ఆలోచించి చేసేది దేవుడు. ఏపనికైనా తగు ఆలోచన ప్రణాళిక లేకపోతే ఏ పని పూర్తి కాదు. వారు ఎంత ప్రయాసపడినా వ్యర్ధమే. దేవుడు మాత్రం ఆలోచించి ప్రణాళిక ప్రకారం చేస్తుండటం పరిశుద్ధ గ్రంథం చదివిన వారికి ఇట్టే తెలిసిపోతుంది! ఆయన విపత్తులను కలిగించడానికి కారణం పరిశుద్ధ గ్రంథంలో నుండి చదివితే......

**యెహోవా పట్టణములోనుండి పాపము చేయువారినందరిని నిర్మూలము చేయుటకై దేశమందలి భక్తిహీనులనందరిని ప్రతి ఉదయమున నేను (దేవుడు) సంహరించెదను. ★**

పై లేఖనం బట్టి దేవుడు ఎందుకు తెల్లవారుజామునే సంహరిస్తున్నాడంటే ఆ సమయంలో అందరు నిద్రలో ఉంటారు. పాపం చేసినవారిని వారి పాపాలు సంపూర్తి అయిన తర్వాత ఆ పట్టణములో ఉండకుండ సంహరిస్తున్నారు. నిద్రలోనే చనిపోయిన వారు దేవుని చిత్తప్రకారం నరకానికో పరదైసుకో వెళ్తారు. దేవుడు మనకు పిల్లలను ఇచ్చుటలో ఒకపద్ధతి పెట్టారు. తీయుటలో ఒకపద్ధతి పెట్టారు. పిల్లలను దేవుడు ఎలా ఇస్తున్నారో చూస్తే......

**తన ప్రియులు నిద్రించుచుండగా ఆయన వారికిచ్చుచున్నాడు. కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము ★**

దేవుడు పిల్లలను ఇస్తున్నప్పుడు ఆనందపడే మనం అదే పిల్లల్ని దేవుడు తన యొద్దకు పిలుచునప్పుడు ఎంతో బాధపడతాము. దేవుడు ఇచ్చిన పిల్లలను లోకాన ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు దేవుని జ్ఞానంతోను, దేవునియందలి భయభక్తులతోను పెంచాలి. ఆలాగున పెంచినవారు దేవుని చిత్తాన్ని నెరవేర్చిన వారుగా లోకాన గుర్తింపబడుదురు.

మనమెలా జీవించాలో, మన పిల్లల్ని ఎలా పెంచాలో సులువుగా ఎరుగుటకు దేవుని జ్ఞాన గ్రంథమైన పరిశుద్ధ గ్రంథంలో ఉంది. అందును బట్టి దేవునికి స్తుతులు చెల్లిద్దాం. దేవునికే మహిమ ఆలాగున యేసుక్రీస్తులో (వాక్యంలో) మనం జీవిస్తూ దేవుడు మనకిచ్చిన వాగ్దాన లేఖనాన్ని మన బ్రతుకులతో నెరవేర్చుకుంటాము. ఆ లేఖనమేమిటో చూద్దామా మరి....

**ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తికొనువాడను నేనే. ★**

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ , మెదక్ & విశాఖ. ఫోన్ : 9866113513

**ఎందుకు?! :**

'క్రైస్తవనాడు'లో హైందవ పండితులు, ఇతరులు, సినిమావాళ్లుచెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! హోలీ బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడే ప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆ యా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు. సంగతులను అనేకం హోలీ బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయ సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు హోలీ బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు అంత ఘనత! అందుకు 'దేవునికి స్తోత్రము'.

**ANDHRA PRADESH :** CHRISTAVANAADU,
13 - 237. Ambedkar Nagar, Old Police Station Center,
Nr. TIC Point, Arilova, Visakhapatnam - 530 040.
Andhra Pradesh State, INDIA.
Call : 9346960601, 9866113513

**TELANGANA :** CHRISTAVANAADU
C/o A.Prem Kumar, 1-5-89/6,
CSI Mission Compound,
Sadasivpet, Medak Dist - 502 291
Telangana State, INDIA. Call : 9346960601

# పిసినితనము

**మా**నవుని హృదయములో నుండి తొలగించుకొనవలసిన మరియొక పాపము 'పిసినితనము'. పిసినితనము దేవునికి అయిష్టమైనది. ఎందుకంటే మన దేవుడు సమస్తము మనకు ధారాళముగా అనుగ్రహించువాడైయున్నాడు. నీవు అడుగువాటన్నిటికంటెను ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా అనుగ్రహిస్తున్నాడు. దేవునియొద్ద నుండి సమస్తమును ధారాళముగా పొందుతున్న నీవు ధారాళముగా ఇచ్చేవాడవుగా ఉండాలి గాని పిసినిగొట్టుగా కాదు. దేవుడు ఉత్సాహముగా ఇచ్చేవారిని ప్రేమిస్తాడు. దేవుడు నీకనుగ్రహించిన ఆశీర్వాదములను వనరులను దేవుని రాజ్యవ్యాప్తి కొరకు వాడాలి. దీనులకు నీ చేతులు చాపాలి. బీదలకు దిక్కులేనివారికి, అనాధలకు విధవరాండ్రకు సహాయము చేయాలి. నీవు ఈ విధముగా చేస్తే దేవుడు నిన్ను ఇంకా అత్యధికముగా ఆశీర్వదిస్తాడు. నీవు ఆశీర్వదింపబడుటయే కాదు గాని ఇతరులకు దేవుడు నిన్ను ఆశీర్వాదకరముగా మార్చివేస్తాడు.



డా.జాయ్ చెరియన్
యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్
రాం నగర్, (హైద్రాబాద్)

కొందరు వ్యర్థముగా, దుబారా ఖర్చులు చేస్తారు; మరికొందరు అసలే ఖర్చు చేయరు. ఎందుకంటే వారికి దేవునిలో విశ్వాసము ఉండదు. దేవుడు నీకిచ్చిన వనరులను తెలివిగా ఉపయోగకరముగా ఖర్చుచేయడములో దేవుని దీవెన ఉంటుంది. పిసినారులు అసలే ఖర్చుచేయరు, వారు తినరు ఇంకొకరికి పెట్టరు. వారు సంపాదించి కూడబెట్టుకోవడమే తప్ప అనుభవించరు. ఇట్టివారికి దేవుని శిక్ష వస్తుంది.

__ఉదా :__ ఒక గొప్ప ధనవంతుడు, మిలియనీరు ఉండేవాడట. అతని తల్లిదండ్రుల ద్వారా సంక్రమించిన ఆస్తులు, ఎన్నో ఎస్టేట్స్ ఉన్నాయి. అతడు సంపాదించినది ఎంతో ఉంది. అతడు సంపాదించి కూర్చుకోవడమే గాని దానిని ఎప్పుడూ అనుభవించలేదు. అతనికి ఆరుగురు అక్కాచెల్లెళ్లు ఉండేవారు. ఆ కోటీశ్వరుడు ఎంత పిసినారి అంటే తన సోదరీలకు వివాహము చేస్తే తన ఆస్థి ఎక్కడ తరిగిపోతుందోనని, ఇతరులు వచ్చి తన ఆస్థిని అనుభవిస్తారేమోనని వారికి వివాహములు చేయకుండా వారిని అలాగే బ్రహ్మచారిణిలుగా ఉంచాడు. వారికి తగిన ఆహారము, వస్త్రములు కూడ ఇచ్చేవాడు కాదు. కూడబెట్టిన ధనమును సంతోషముగా అనుభవించకుండ చనిపోయారు. చివరిగా మరణించిన సహోదరిని చూచి జనులు ఆశ్చర్యపోయారట. ఆమె దాదాపు 25 సంవత్సరాలుగా ఒకే వస్త్రము ధరించియున్నదట. కోట్లకొలది ఆస్థి ఉన్ననూ దుర్భరమైన జీవితమును జీవించారు. ఎంత బుద్ధిహీనులు. దేవునిలో సరియైన విశ్వాసము లేకుంటే ఇలాంటి బుద్ధిహీనతతో జీవితము నిండిపోతుంది. అందుకే పిసినితనము తొలగించుకోవాలి. దేవునియందు విశ్వాసముంచినప్పుడు సమస్తము సుఖముగా అనుభవించే కృపనిస్తాడు. ఆయన నీ చేతుల కష్టార్జితమును ఆశీర్వదిస్తాడు. అస్థిరమైన ధనమునందు నీ నమ్మిక యుంచకుండ సమస్తమును ధారాళముగా అనుగ్రహించే దేవునియందు నమ్మికయుంచాలి. కొందరు దేవునికివ్వడములో కూడ పిసినారులుగా ఉంటారు. దేవుడు సంతోషముగా ఉత్సాహముగా ఇచ్చేవారిని ప్రేమిస్తాడు. వెదజల్లి అభివృద్ధి పొందేవారున్నారు. తగినదానికన్నా తక్కువ ఇచ్చి లేమికి వచ్చేవారున్నారు. దేవునికివ్వకుంటే నష్టపోయేది నీవే.

**'వెదజల్లి అభివృద్ధిపొందువారు కలరు తగిన దానికన్న తక్కువ ఇచ్చి లేమికి వచ్చువారు కలరు.'**

– సామెత 11:24

దేవునికి ఇచ్చేవారికి దేవుడు ఎన్నోరెట్లు తిరిగి ఇస్తాడు. దేవుడు ఎవరికీ రుణపడి ఉండడు. దేవునికి ధారాళముగా ఇచ్చేవారు ఐశ్వర్యవంతులవుతారు. దేవునికివ్వకుండ పిసినితనముతో చేతులు ముడుచుకుంటే ఉన్నది కోల్పోతావు. కొందరు తమకు కలిగిన పేదరికములో నుండి కూడా దేవునికిచ్చి దైవాశీర్వాదములు పొందుతారు. నీవు దశమభాగము ఇచ్చి దేవుని శోధిస్తే ఆకాశపువాకిండ్లను విప్పి నిన్ను పట్టజాలనంతగా ఆశీర్వదిస్తాడు. అందుకే నీ హృదయములోనుండి పిసినితనమును తొలగించుకోవాలి. దేవుని ధారాళముగా ఇవ్వడము నేర్చుకోవాలి.

నీవు కష్టపడి సంపాదించింది అనుభవించాలన్నా దేవుని కృప సహాయము నీకు కావాలి. ఆయన సెలవు లేకుండా నీవు ఆహారము తిని తృప్తిగా ఉండలేవు.

**'ఆయన సెలవులేక భోజనముచేసి సంతోషించుట ఎవరికి సాధ్యము? ఏలయనగా దైవదృష్టికి మంచివాడుగా నుండువానికి దేవుడు జ్ఞానమును తెలివిని ఆనందమును అనుగ్రహించును; అయితే దైవదృష్టికి ఇష్టుడగువాని కిచ్చుటకై ప్రయాసపడి పోగుచేయు పనిని ఆయన పాపాత్మునికి నిర్ణయించును.'** – ప్రసంగి 2:26

దైవదృష్టికి ఇష్టులైన వారికివ్వడానికి ప్రయాసపడి కూడబెట్టే పనిని పాపాత్ములకిస్తాడు. దేవుని దృష్టిలో మంచిగా ఉండేవారికి దేవుడు జ్ఞానము, తెలివి, ఆనందము, ఐశ్వర్యమునిస్తాడు. దేవుడు నీకిచ్చిన వనరులను వ్యర్థముగా ఖర్చుపెట్టొద్దు. కూడబెట్టి పిసినారులుగా నీవు అనుభవించకుండ, దైవకార్యముల కివ్వకుండ, ఇతరులు అనుభవించనీయకుండా ఉండకూడదు. నీవు పిసినితనముతో కూర్చుకుంటే చివరకు అది వైద్యులకు, పోలీస్ కేసులకు, కోర్టు కేసులకు వ్యయమైపోతుంది. నీవు దేవుని మార్గములలో లేకుంటే నీ సంపాదనంతా చిల్లుబడ్డ సంచిలో వేసినట్లయిపోతుంది. అనవసరమైన ఖర్చులకు నీ సంపాదనంతా వ్యవయమైపోతుంది.

నీవు దేవునియందు విశ్వాసముంచాలి. ఆయన మాటకు విధేయుడవు కావాలి. నీ చేతులతో కష్టపడి పనిచేయాలి. దేవుడు నీ చేతుల కష్టార్జితమును ఆశీర్వదిస్తాడని నమ్మాలి. నీతిమంతుడు విశ్వాసము మూలముగా జీవిస్తాడు. అందుకే నీ హృదయంలో నుండి పిసినితనమును తొలగించుకోవాలి.

**'సూర్యునిక్రింద దురవస్థ యొకటి నాకు కనబడెను, అది మనుష్యులకు బహు విశేషముగా కలుగుచున్నది. ఏమనగా, దేవుడు ఒకనికి ధనధాన్య సమృద్ధిని ఘనతను అనుగ్రహించును. అతడేమేమి కోరినను అది అతనికి తక్కువ కాకుండును; అయినను దాని ననుభవించుటకు దేవుడు వానికి శక్తి ననుగ్రహింపడు, అన్యుడు దాని ననుభవించును; అది వ్యర్థముగాను గొప్ప దురవస్థగాను కనబడుచున్నది.'** – ప్రసంగి 6:1,2

దేవుడు నీకిచ్చినది అనుభవించడానికి దేవుని కృప కావాలి. తాను కష్టపడి కూడబెట్టినది వాడు అనుభవించకుండ ఇతరులు దానిని అనుభవిస్తున్నారు. అది మనుష్యులకు కలుగుతున్న దురవస్థయని సొలొమోను అంటున్నాడు. ఒకడు ధన సంపన్నుడైనప్పుడు నీవు వ్యసనపడే అవసరములేదు; వాడు చనిపోయినప్పుడు ఏమియు కొనిపోడు; వాడు సంపాదించినదంతయు పరుల వశమైపోతుందని కీర్తనకారుడంటున్నాడు.

**'ఒకడు ధన సంపన్నుడైనప్పుడు, వాని యింటి ఘనత విస్తరించునప్పుడు భయపడకుము. వాడు చనిపోవునప్పుడు ఏమియు కొనిపోడు. వారు తమ ఆస్థిని ఇతరులకు విడిచిపెట్టుదురు.'** – కీర్తన 49:16–18

ఈ లోకములో దేవుడే నీ ఆస్థియైయుండాలి. దేవుడే నా పాలు, నా స్వాస్థ్యమై యున్నాడని కీర్తనకారుడంటున్నాడు.

**'పేరాసగలవాడు కలహమును రేపును యెహోవాయందు నమ్మకముంచువాడు వర్ధిల్లును.'**

– సామెత. 28:25

పిసినితనము, పేరాశ, ధనాశ గలవారు కలహమును రేపుతారు. అట్టివారి వలన సంఘములలో కుటుంబములలో కలహాలు వస్తుంటాయి. వారు దేవుని కంటే ధనమును ఎక్కువగా లక్ష్యపెడతారు. అశాశ్వతమైన ధనమందు నమ్మికయుంచుతారు కాబట్టి వారికి నెమ్మదియుండదు. కలవరముతో అసమాధానముతో నిండియుంటారు. యెహోవాయందు నమ్మకముంచువారు వర్ధిల్లుతారు. విశ్వాసికి పేరాశ, పిసినితనము, ధనాశ ఏమాత్రము తగవు. అవి నీలో నుండి పూర్తిగా తొలగించుకోవాలి.

**'ఇయ్యుడి, అప్పుడు మీకియ్యబడును; అణచి, కుదిలించి, దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడునని చెప్పెను.'**

– లూకా 6:38

ఇచ్చేవారు తప్పకుండ పొందుతారు అనే విశ్వాసము నీకుండాలి. అప్పుడు ధారాళముగా ఇవ్వగలవు. శ్రీమంతుడైన దేవుడు నీ హృదయములో ఉంటే నీకేకొదువ ఉండదు.

**'సింహపు పిల్లలు లేమిగలవై ఆకటిగొనును యెహోవాను ఆశ్రయించువారికి ఏ మేలు కొదువయై యుండదు.'** – కీర్తన 34:10

దేవుడు నిన్ను దీవిస్తేనే అది నీకు దీవెన నీ కష్టము చేత అది ఎక్కువ కాదు. ఇస్సాకు విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతల ఫలము పొందాడు. దేవుడు ఆ మనుష్యుని ఆశీర్వదించినందున ఆ మనుష్యుడు మిక్కిలి గొప్పవాడాయెను అని వాక్యములో ఉంది. అందుకే ధనమును ఆశ్రయించకుండ దేవునిని ఆశ్రయించాలి.

**'యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యమిచ్చును నరుల కష్టముచేత ఆ యాశీర్వాదము ఎక్కువకాదు.'**

– సామెత 10:22

__ఉదా :__ ఒక వ్యక్తికి పాముకరిస్తే ఒక నాటు వేద్యుని దగ్గరకు వెళ్లాడు. అక్కడ పాము కాటుకు విరుగుడు మందు పదిరూపాయలు, తేలు కాటుకు ఒక రూపాయి అనే బోర్డు చూసి పాము కుట్టినా విషమే గదా దేనికైనా విరుగుడు మందు ఒకటేనేమో ఎందుకు అనవసరముగా పది రూపాయలు ఖర్చు పెట్టాలని పిసినితనముతో తేలు కుట్టిందని చెప్పి ఒక్క రూపాయి ఇచ్చి విరుగుడు మందు కొని వేసుకున్నాడు. అయితే ఆ మందు వికటించి ఆ వ్యక్తి ప్రాణము కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. అప్పుడు ఆ వైద్యుడు ఎందుకు ఇలా జరిగింది? నిజముగా నీకు తేలు కుట్టిందా? లేకుంటే పాము కరిచిందా? అని అడుగగా పామే కరిచింది కాని పిసినితనముతో డబ్బు మిగల్చుకోవాలనే కక్కుర్తితో ప్రాణము మీదకు తెచ్చుకున్నానని అన్నాడట. అప్పుడు ఆ వైద్యుడు దీనికి విరుగుడు మందు ఇవ్వాలంటే వందరూపాయలవుతుంది, అప్పుడు తగ్గుతుందని అన్నాడు. ఆ వ్యక్తి ఎన్ని వందలయినా ఫరవాలేదు ముందు నన్ను కాపాడమని చెప్పాడు.

పిసినారి గుణముండేవారికి ఇలాంటివే సంభవిస్తాయి. దేవునికివ్వవలసింది ఇవ్వకుండ వెనకేసుకుంటే దానికన్నా ఎక్కువ ఖర్చుపెట్టాల్సిన దుస్థితి ఏర్పడుతుంది.

పిసినితనము గలవాడు మృత సముద్రమును పోలియుంటాడు. ఇశ్రాయేలు దేశములోని మృతసముద్రములో జీవరాసులుండవు. ఎందుకంటే దాని నీరు ప్రయోజకరమైనదిగా ఉండదు. దానిలో కలిసేదంతా మృతమైపోతుంది. దాంట్లో జీవముండనే ఉండదు. అది ఏ చలనము లేకుండా నిశ్చలముగా ఉంటుంది. కొందరి జీవితములు మృతసముద్రములాగానే ఉంటాయి. వారి వలన ఎవరికీ ప్రయోజనముండదు. వారిలో జీవముండదు. వారి ద్వారా ఇతరులకెట్టి దీవెన ఉండదు. విశ్వాసి జీవితము మృతసముద్రములాగా ఉండకూడదు. జీవ జలపు ఊటగా ఉండాలి. నిత్యము ఊరెడి నీటిబుగ్గగా సమృద్ధి జీవము కలిగియుండాలి. నీ ద్వారా ఇతరులు దీవింపబడాలి.

**'నాయందు విశ్వాసముంచు వాడెవడో లేఖనము చెప్పినట్టు వాని కడుపులోనుండి జీవనదులు పారునని బిగ్గరగా చెప్పెను.'** – యోహాను 7:38

దేవుడు జీవము సమృద్ధియైన జీవమివ్వగలడనే విశ్వాసము కలిగి ధారాళముగా ఇచ్చే స్వభావము కలిగియుండాలి. విశ్వాసము లేకుంటేనే పిసినితనముతో కూడబెట్టుకుంటారు. వారి ధనమును వారు అనుభవించరు. దేవుని కొరకు ఇవ్వరు. ఇతరుల కివ్వకుండ మృత సముద్రములాగా నిష్ ప్రయోజకులుగా మారిపోతారు.

**'కావున లోగడ ఇచ్చెదమని మీరు చెప్పిన పిసినితనముగా ఇయ్యక ధారాళముగా ఇయ్యవలెనని చెప్పి...., కొంచెముగా విత్తువాడు కొంచెముగా పంట కోయును, సమృద్ధిగా విత్తువాడు సమృద్ధిగా పంటకోయును అని యీ విషయమై చెప్పవచ్చును. సణగుకొనకయు బలవంతముగా కాకయు ప్రతివాడును తన హృదయములో నిశ్చయించుకొనిన ప్రకారము ఇయ్యవలెను; దేవుడు ఉత్సాహముగా ఇచ్చువానిని ప్రేమించును. మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధిగలవారై ఉత్తమమైన ప్రతికార్యము చేయుటకు దేవుడు మీయెడల సమస్త విధములైన కృపను విస్తరింపచేయగలడు. ఇందు విషయమై అతడు వెదజల్లి దరిద్రులకిచ్చెను; అతని నీతి నిరంతరము నిలుచును అని వ్రాయబడియున్నది. విత్తువానికి విత్తనమును తినుటకు ఆహారమును దయచేయు దేవుడు మీకు విత్తనము దయచేసి విస్తరింపచేసి, మీరు ప్రతి విషయములో పూర్ణౌదార్య భాగ్యముగలవారగునట్లు, మీ నీతిఫలములు వృద్ధిపొందించును.'** – 2 కొరింథీ. 9:5–10

విశ్వాసి పిసినితనము కలిగి యుండకుండ ఔదార్యము, దాతృత్వము కలిగియుండాలి. ధారాళముగా ఇతరులకివ్వాలి. కొందరి హృదయం పిసినితనము, కఠినత్వముతో నిండియుంటుంది. వారు పేదలను బీదలను కనికరించరు. అట్టివారు దైవానుగ్రహం పొందలేరు. పేదలను బీదలను కనికరించే వారికి యెహోవా ప్రత్యుపకారము చేస్తాడు.

**'బీదలను కటాక్షించువాడు ధన్యుడు ఆపత్కాలమందు యెహోవా వానిని తప్పించును. యెహోవా వానిని కాపాడి బ్రదికించును. భూమిమీద వాడు ధన్యుడగును వాని శత్రువుల యిచ్ఛకు నీవు వానిని అప్పగింపవు. రోగశయ్యమీద యెహోవా వానిని ఆదరించును రోగము కలుగగా నీవే వానిని స్వస్థపరచుదువు.'** – కీర్తన 41:1–3

బీదలను కటాక్షించేవారికి అనేకమైన దీవెనలున్నాయి. కాని నీవు దీవింపబడి పేదలను బీదలను కటాక్షించుకుంటే నీవు కలిగియున్న ధనము నీయొద్ద నుండి తీసివేయుటకు దేవునికెంత సమయం పడుతుంది? ధనవంతులై గర్వించి తిరిగి దీన స్థితికి వచ్చేవారు ఎంతోమంది ఉంటారు. కాబట్టి దేవుడు నీకిచ్చిన ధనముతో దేవుని మహిమపరచాలి. బీదలను కనికరించాలి. లేని వారికి నీకు కలిగినదాంట్లో నుండి కొంత సహాయం చేయాలి. చాలామంది ఎవ్వరికి ఇవ్వకుండ పిసినితనముతో ఎక్కువగా కూడబెట్టి కూడబెట్టి దానిని అనుభవించకుండ రోగములకు గురై మరణిస్తున్నారు. మన ప్రాణము దేవునిచేతిలో ఉంది. నీవు సజీవముగా ఆరోగ్యముగా ఉన్నావంటే, శ్వాస తీసుకుంటున్నావంటే అది దేవుని ఉచితమైన కృపయే. అందుకే దైవకార్యములకు ఇవ్వాలి. ఇవ్వడానికి వెనుకాడితే నీ ధనము మరో దారిలో నిన్ను వదలిపోతుంది. కొందరు దేవునికియ్యరు. పంట కోయలేరు. విశ్వాసముతో విత్తినప్పుడే పంట కోస్తావు. కొంచెముగా విత్తితే కొంచెముగా పంట కోస్తావు. సమృద్ధిగా విత్తితే సమృద్ధిగా పంటకోస్తావు. కొందరు ఇతరులకు సహాయపడరు. ఊచచెయ్యి కలిగి ఉంటారు. నీవు విత్తనిదే పంట కోయలేవు. కాబట్టి పిసినితనమును తొలగించుకోవాలి. పిసినివారు విత్తనే విత్తరు; విత్తకుంటే పంట ఎలా కోస్తారు? దేవుని ఆశీర్వాదములు ఎలా పొందుతారు.

**'ఒక బీద విధవరాలు వచ్చి రెండు కాసులు వేయగా ఆయన తన శిష్యులను పిలిచి – కానుకపెట్టెలో డబ్బులు వేసిన వారందరికంటె ఈ బీద విధవరాలు ఎక్కువ వేసెనని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలోనుండి వేసిరి గాని, యీమె తన లేమిలో తనకు కలిగినదంతయు, అనగా తన జీవనమంతయు వేసెనని చెప్పెను.'**

– మార్కు 12:42–44


యేసు ప్రభువు బీద విధవరాలిని ప్రశంసించాడు. ఆమె తనకు కలిగినదంతయు దేవునికి కానుకగా వేసింది. దేవునికి సమస్తము సాధ్యమని, తనను ఆశీర్వదించడానికి దేవుడు శక్తిమంతుడని ఆమె నమ్మి విశ్వాసముతో విత్తింది. ఒకని కలిమి విస్తరించుట వాని జీవమునకు మూలము కాదు; దేవునిపట్ల ధనవంతుడు కాకుండ ధనమే తన ప్రాపకముగా ఎంచుకొనువాడు వెఱ్ఱివాడు. దేవుడు దీవిస్తేనే నీకు దీవెన అని గ్రహించి దైవభయముతో విశ్వాసముతో జీవించాలి. దేవుడు నీకిచ్చిన దానిలో ఇతరులకు సహాయం చేసే ఆదారమైన స్వభావము కలిగియుండాలి. పిసినితనమును తొలగించుకోవాలి. చేతులు బిగబట్టేవారు దేవుని దీవెన పొందలేరు కాబట్టి ఊచచెయ్యి కలిగియుండకుండ నీ చేతులు చాపి ఇతరులకివ్వాలి. వెదజల్లి అభివృద్ధి పొందడము నేర్చుకోవాలి.

6 క్రైస్తవనాడు ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక 16-31 అక్టోబర్ 2017

# అపొస్తలుల కార్యములు - ఓ వివరణ!

**'అపొస్తలుల కార్యములు' పై వివరణలు ఇప్పటివరకు మీరు రకరకాలుగా వినుంటారు!**
**అందుకు సంబంధించి ఓ వివరణ సీనియర్ పాస్టర్**
**ఎ.యం.అబ్రహాంగారి కలం నుంచి 'క్రైస్తవనాడు'కు ప్రత్యేకం!**

**8**



తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లాలో నివాసముంటున్న **పాస్టర్ ఎ.యం.అబ్రహాము** గారు ఏడు పదుల వయసులోనూ నిత్యం పరిశుద్ధగ్రంథాన్ని ధ్యానిస్తూ.. రచనలు చేస్తూనే ఉంటారు. సత్యాన్ని ఉన్నదున్నట్లు సమాజానికి అందించాలన్న ఆశయాన్ని పుష్కలంగా కలిగిన సీనియర్ పాస్టర్ రెవ.అబ్రహాము గారు అనుట అతిశయోక్తికాదు. వీరెంతో అనుభవజ్ఞులు.. నిగర్వి. అది వారింటికి వెళ్లేవాళ్లకి స్పష్టంగా కనబడుతుంది. వారి ఇతర రచనలు కూడా దీని తరువాత పాఠకులు చదువగలరు **– ఎడిటర్.**

**అ**పొస్తులుల కార్యములలోని కొన్ని ప్రశ్నలకు జవాబులు అనగా ఇస్కరియోతు యూదా గురించి యూదా మత ప్రవిష్టల గురించి ఆనాడు విశ్వాసులు తమ స్థిర చరాస్తులు అమ్మినారు, ఈనాడు అమ్మవలెనా? అబ్రాహాము పొందిన ఆశీర్వాదము అన్యజనులు పొందుకొనుట, పేతురు పరిశుద్ధాత్మ పొందిన పిమ్మట ఏ చోట నిలిచి వాక్యము ప్రకటించాడు, స్త్రీలు సంఘములో మౌనముగా ఉండాలనువాటికి జవాబులు.

**1) ప్రశ్న :** అపొ.కా.1:18 ప్రకారము ఇస్కరియోతు యూదా ఉరి వేసుకొని చనిపోయాడు ఐతే అతని ఆత్మ ఎచటికి వెళ్లి ఉండవచ్చును?

జవాబు : కీర్తనలు 9:17నందు దుష్టులను దేవుని మరచు జనులందరును పాతాళమునకు దిగిపోవుదురు అని వ్రాయబడినందున ఇస్కరియోతు యూదా ఆత్మ భూమి క్రింది భాగములో ఉన్నట్టి పాతాళమునకు వెళ్ళియున్నది.

**2) ప్రశ్న :** ఇస్కరియోతు యూదా చనిపోయిన పిమ్మట 12వ అపొస్తులుడుగా పౌలు అయి ఉంటాడా లేక మత్తియా అయి ఉంటాడా?

జవాబు : అపొస్తుల కార్యములు 1:26 ప్రకారము మత్తియా 11 మంది అపొస్తులుడుగా లెక్కించబడెను అని వ్రాయబడినందున 12వ అపొస్తులుడు మత్తియి

**3) ప్రశ్న :** ఇస్కరియోతు యూదా గురించి "ఆ మనుష్యునికి శ్రమ, ఆ మనుష్యుడు పుట్టియుండని యెడల వానికి మేలు" అని ఎచట వ్రాయబడెను? ఈ మాటను బట్టి మనము ఏమి నేర్చుకొనగలము?

జవాబు : మత్తయి 26:24 యేసు లేని జీవితము వ్యర్థము మనము యేసుని కాదని నామకార్థ క్రైస్తవ జీవితము జీవించరాదు.

**4) ప్రశ్న :** శిష్యులు అన్య భాషలలో మాటలాడుచుండగా భక్తిగల ఆ చోటికి ఎలా రాగలిగిరి?

జవాబు : అపొ.కా. 2:2 ప్రకారము యేసుక్రీస్తు పరిశుద్ధాత్మను పంపినప్పుడు ఒక ధ్వని యెరూషలేము ప్రజలు విన్నారు కనుక అపొ.కా.2:6 ప్రకారము వారు ఆ స్వరము విని ఆ చోటికి వచ్చారు.

**5) ప్రశ్న :** అపొ.కా.2:14, 41 లో వ్రాయబడిన ప్రకారము పెంతెకోస్తు దినమున పేతురు 16 దేశములనుండి చేరి వచ్చిన భక్తిగల యూదులకు యేసుక్రీస్తు మరణ పునరుత్థానముల గురించి పరిశుద్ధాత్మ కుమ్మరింపు గురించి, మారు మనస్సు, పాపక్షమాపణ, బాప్తిస్మము గురించి ఏ చోట అయిన ప్రసంగించి యుండవచ్చును?

జవాబు : యేసుక్రీస్తు పరలోక ఆరోహణము పిమ్మట 11మంది శిష్యులు మేడ గదిలోనికి ఎక్కిపోయిరని, అది వారి బస చేయు స్థలమని (అపొ.కా.1:12,13)లో చదువుచున్నాము కానీ, వారు మరియు ఇతరులు కలసి సుమారు 120 యెడతెగక దేవాలయములో ఉండి దేవుని స్తోత్రము చేయుచుండిరి అని లూకా 24:50-23 వచనములలో చదువగలము. పరిశుద్ధాత్మ కుమ్మరింపు సమయమున యెరూషలేము ప్రజలు ఒక ధ్వని విని ఆచోటికి వచ్చిరని (అపొ.కా.2:2,6) వచనము ద్వారా గ్రహించగలము. ఇట్లు వాక్యము విన్న వారిలో దాదాపు 3000 మంది బాప్తిస్మము పొందిరి (అపొ.కా.2:41). కనుక పేతురు ప్రసంగము విన్న వారు కనీసము 3000 మంది అని మనము గ్రహించగలము ఇట్లుండగా మేడ గది 3000 మంది కూడుకొనునంతగా పెద్దగా ఉండకపోవచ్చును అని నా వ్యక్తిగత అభిప్రాయము. కనుక లూకా 24:52,23 వచనములలో వ్రాయబడినట్లు సుమారు 120 యెరూషలేము దేవాలయములో యెడతెగక వారు దేవుని స్తోత్రించుచుండగా వారంతా పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందుకున్నారు. తదుపరి ఆ దేవాలయమందలి పెద్ద ప్రాంగణములో 3000 మంది కంటే ఎక్కువ మంది కూడుకొని యుండగా అచ్చట పేతురు వారికి దేవుని వాక్యము ప్రసంగించి యుండవచ్చును.

**6) ప్రశ్న :** అపొస్తుల కార్యములలోని 1:15లో "ఆ కాలమందు ఇంచుమించు 120 సహోదరులు కూడుకొనిరి" అని చదువుచున్నాము. ఇట్లుండగా ఈ 120 మందిలో స్త్రీలు లేరా?

జవాబు : ఇంగ్లీష్ బైబిల్‌లో సహోదరులు అను మాటకు బదులుగా శిష్యులు అని వ్రాయబడియున్నది. కనుక ఈ 120 మందిలో స్త్రీలు కూడా కలరని మనము గ్రహించాలి (అపొ.కా.9:36).

**7) ప్రశ్న :** అపొస్తుల కార్యములలోని 2:10, 6:5, 13:43 నందు యూదా మత ప్రవిష్టులు అని వ్రాయబడి యుండగా, ఈ యూదా మత ప్రవిష్టులు ఎవరై ఉంటారు?

జవాబు : పై వచనమందలి యూదా మత ప్రవిష్టులు అనుమాట ఇంగ్లీష్ బాషలో " PROSELYTES " అని వ్రాయబడి ఉన్నది. వీరు అన్యులు, అనగా అన్యమతము విసర్జించి యూదా మతములోనికి చేర్చబడినవారు.

**8) ప్రశ్న :** అప్పటి విశ్వాసులు తమ స్థిర చరాస్తులను అమ్మి అందరికిని వారి వారి అక్కరలకొలది పంచిపెట్టిరని చదువుతున్నాము నేడు విశ్వాసులు తమ స్థిర చరాస్తులను అమ్మవలెనా?

జవాబు : నాడు పేతురైనను తమ స్థిర చరాస్తులను అమ్మవలెనని బోధించలేదు ఆ తదుపరి పౌలు దినములలో కూడా దేవుని సేవకై సంఘములలో చందాలు పోగుచేసేవారు (1 కొరింథి 16:1) కానీ స్థిర చరాస్తులను అమ్మలేదు. అపొ.కా.5:4 నందు అననీయ తన భూమి అమ్మగా ఆ డబ్బు నీదేకదా దఅని పేతురు అననీయతో చెప్పుచున్నాడు పౌలు 2కొరింథి 8,9 అధ్యాయములలో కొరింథి సంఘము వారిని దేవుని సేవకై చందాలు ఇవ్వమని ప్రేరేపించు చున్నది కానీ స్థిర చరాస్తులను అమ్మవలెనని చెప్పలేదు.

**9) ప్రశ్న :** అపొస్తులుల కార్యములలోని 11:16-17లో అన్యజనులు సువార్త అంగీకరించారు అని చదువుతున్నాము ఇట్లుండగా గలతి 3:13,14 నందు అబ్రాహాము పొందిన ఆశీర్వాదము అన్యజనులు కూడా పొందుకొనుట అను వాక్యము భావము ఏమి?

జవాబు : అబ్రాహాము దేవుని కేవలము నమ్ముటచే నీతిమంతునిగా తీర్చబడ్డాడు ఆలాగుననే అన్యజనులు కూడా కేవలము యేసుక్రీస్తు ను నమ్ముటచే నీతిమంతులుగా తీర్చబడుదురు (ఆది.కాం.15:6).

**10) ప్రశ్న :** అపొస్తుల కార్యములలోని 2:17,18 వచనములలో దేవుడు తన ఆత్మను కుమార్తెల మీదను కుమారుల మీదను కుమ్మరించగా వారు ప్రవచించెదరు అని వ్రాయబడి ఉన్నది. ఇట్లుండగా పౌలు 1 కొరింథి. 14:34 వచనంలో స్త్రీలు మౌనముగా ఉండవలెనని ఎందుకు చెప్పుచున్నాడు?

జవాబు : సంఘములలో ఆరాధన క్రమము జరుగుచుండగా అప్పటి స్త్రీలు ఏదో నేర్చుకొనుటకు తమ భర్తలను ప్రశ్నించుచు సంఘ కార్యక్రమమునకు ఆటంకంగా ఉండిరి. వారిని ఉద్దేశించి స్త్రీలు మౌనముగా ఉండవలెనని పౌలు చెప్పియున్నాడు.

# సువార్త పాట

గళమెత్తి క్రైస్తవుడా - ఘనుడైన క్రీస్తుని
చాటుటకు రావేమి రా - నీకు సంతోషమే గద రా ॥గళ॥

నీకిచ్చిన వాగ్దానం నిజమేనని నమ్మి - నిత్యము
ప్రకటించరా - సత్య దేవుని పొగడ రా
యేసుక్రీస్తుని చాట రా - నిజ క్రీస్తుని నమ్మ రా ॥గళ॥

ఆ నాడు దేవుడు వాక్యమైయున్నాడు - నీలోన
నా లోన జీవిస్తూయున్నాడు - ఇది నిజమని
నమ్మరా - సోదరా నవయుగానికి నాందిరా ॥గళ॥

చెప్పే వాక్యాన్ని - పెడ చెవిని పెడుతున్నావు
చేసే పాపాన్ని - మానకుండా చేస్తున్నావు
నీకు నరకమే సిద్ధమురా - ఇది తథ్యమే నమ్మరా ॥గళ॥



రెవ.ఎం.ఎ.నాయుడు
ట్రెజరర్ :
సిమ్స్ ప్లాటినం బాప్టిస్ట్ చర్చ్,
విజయనగరం

<u>పాఠకులకో మనవి!</u>

'క్రైస్తవనాడు' పేపరు మరియు "రాజ్ 'ఎన్' రాజ్స్ ఛారిటబుల్ ట్రస్ట్" ద్వారా జరిగే సేవలు మరింత విస్తరించి అనేకుల అక్కరలు తీర్చేందుకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోవాలని కోరుతున్నాం- 'క్రైస్తవనాడు' కుటుంబాలు, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.


**12వ, సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు**



**ఆంధ్ర సెంటినరీ బాప్టిస్ట్ ఆలయం**
యలమంచిలి
విశాఖ జిల్లా.



సంఘ కాపరి
రెవ.ఎం.కిరణ్ చంద్ర ప్రసాద్



ప్రెసిడెంట్ : టి.మోజెస్



ముఖ్య సలహాదారులు
టిడిఎస్ కుమార్



ట్రెజరర్
ఎస్.చిన్నారావు



మా సంఘ చైర్మన్ మరియు మాతత్యంత ప్రియులైన
రెవ.డా.బిషప్ కె. సుందర్ సింగ్ గారి పుట్టినరోజు (అక్టోబర్ 17)
పుట్టినరోజు సందర్భాన వారికివియే మా హృదయపూర్వక
శుభాకాంక్షలు



జి.శామ్ సుందర్ & ఫ్యామిలీ
బిల్డింగ్ కమిటీ కన్వీనర్

11 ఏండ్లగా మాకెంతో సహకారమందించి 12వ, ఏట ప్రవేశించిన తర్వాత కూడా అదే సహకారాన్ని మాకందిస్తూ 'క్రైస్తవనాడు' పేపరు పరిచర్య విస్తరించేందుకోసం ప్రార్థిస్తున్న అందరికీ ఈ సందర్భాన మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం - బ్రదర్ వై.కనకరాజు & ఫ్యామిలీ, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలు.

బ్రదర్ వై.లీలా రవిరాజు, దుర్గా హర్షిత
దంపతులకు పెండ్లిరోజు
(అక్టోబర్ 21)
శుభాకాంక్షలు



Living Word
Theological College
Admissions
are in progress
Contact for more information and for prospectus at office :
# 101, YMCA Complex,
S.D. Road
Sec'bad - 3. T.S.
040-27804433



Director : Dr.Dhana Raju Kota


సిసిసియం ఆధ్వర్యంలో
# పర్ణశాలల పండుగ



బిషప్ ఎం.మోహన రావు



రెవ.ఐజయా

గాజువాక, విశాఖపట్నం : 'క్రైస్ట్ కేర్ ఎన్ క్యూర్ మినిస్ట్రీస్' డైరెక్టర్ బిషప్ ఎం.మోహనరావు గాజువాక ప్రాంతంలోనున్న తమ చర్చిలో పర్ణశాలల పండుగను ఘనంగా నిర్వహించారు. విశాఖలో పలుచోట్లనున్న వారి సంఘాల్లోగల విశ్వాసులు పాల్గొన్నారు. ప్రసంగించేందుకు రెవ.ఐజయా (బిట్రగుంట) ఆహ్వానించబడి వాక్యాన్నందించారు. ఈ కార్యక్రమంలో మిషనరీ స్పర్జన్, రెవ.జార్జిబాబు, దివంగత నేత బిజెవి ప్రసాద్ శ్రీమతి మరియు కుటుంబీకులు, 'క్రైస్తవనాడు' పేపరు కుటుంబీకులు తదితర సేవకులెందరో పాల్గొన్నారు. సాయంత్రం వేళ జరిగిన ఈ పండుగ అనంతరం అందరికీ విందు ఏర్పాటు చేసారు బిషప్ ఎం.మోహనరావు దంపతులు. రాబోయే నెలల్లో ఆ దంపతులు ఇతర దేశాల్లో సేవ నిమిత్తం వెల్లనున్నారని తెలిపారు. సేవ బలంగా జరిగేట్లు తమకోసం ప్రార్థించాలని వారు అందర్నీ కోరారు.



పర్ణశాల పండుగలో పాల్గొన్న విశ్వాసులు



విశాఖ జిల్లా అడ్డురోడ్డు దరి 'క్రైస్ట్ సాల్వేషన్ మినిస్ట్రీస్' స్థాపించి సంఘ కాపరిగా, పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్‌గా సేవలందించడమే గాక ప్రజా సేవలోనూ తలమునకలై ఉండేవారు రెవ.బిజెవి ప్రసాద్. వారి మరణించి (2009) ఇన్నేండ్లు గడచినా ఇంకా ఆయన ఉన్నట్టే ఆ ప్రాంతీయులు భావిస్తుంటారు. అందుక్కారణం - ఆయన చేసిన సేవను వారు మరువలేకుండుటయే! ఈ అక్టోబర్ 17న కూడా ఆయన జ్ఞాపకార్థ కూటమి యథావిధిగానే జరపనున్నారు.
- విశాఖ జిల్లా పాస్టర్లు







11 సం॥లు పూర్తై 12వ, సం॥లో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు అభినందనలు. ఎడిటర్ కుటుంబీకులకు మా ఆశీస్సులు.
పాస్టర్ చంద్రశేఖర్ ఫ్యామిలీ
& క్రైస్ట్ గ్లావియర్ చర్చ్
అగనంపూడి, విశాఖపట్నం.



'క్రైస్తవనాడు' పేపరు 11 సం॥లు దిగ్విజయంగా పూర్తిచేసుకొని 12వ సం॥లో శుభ సందర్భంలో బ్రదర్ వై.కనకరాజు గారికి మరియు వారి కుటుంబానికి శుభాకాంక్షలు
రెవ.డా.జాన్ సమర్పణ రాజు
విశాఖపట్నం.




Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 13 - 237, Ambedkar Nagar, Old Police Station Center, Nr.TIC Point, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh State, INDIA. Ph : 9346960601,9866113513. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at JC Printers, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 40.